




# ఆంధ్రభూమి

| సంపుటి 53 సంచిక 190 | హైదరాబాద్ సిటీ | బుధవారం 10 ఏప్రిల్, 2013 | www.andhrabhoomi.net |









అంపశయ్యపై యుపిఏ సర్కార్
గుజరాత్ ముఖ్యమంత్రి మోడీ 5


బిజినెస్
రక్షణ రంగంలో 'ఎఫ్‌డిఐ' పెంచాలి
ఆంటోనీకి ఆనంద్‌శర్మ లేఖ 6


క్రీడ
కోహ్లీ దూకుడు
సన్‌రైజర్స్‌పై 'చాలెంజర్స్' ప్రతీకారం 8



హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, అనంతపురం, కరీంనగర్, నెల్లూరు | 24 పేజీలు | ధర: ₹2.00


# సబితకు సంఘీభావం!

## బిజినెస్ రూల్స్ ప్రశ్నించడం సరికాదు

- ప్రతిదానికీ తప్పు పడితే ఎలా!
- సిబిఐ తీరుపై ఆమాత్యుల ఆగ్రహం
- ముఖ్యమంత్రితోనూ మంత్రుల చర్చలు
- రాజీనామా అనవసరమంటూ అభిప్రాయం
- కిరణ్‌తో అజాద్ ఫోన్ మంతనాలు
- రాజీనామాపై ఇప్పుడే నిర్ణయం వద్దని సూచన!
- హైకమాండ్‌కు వివరాలు అందిస్తున్న సిఎం

**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, ఏప్రిల్ 9: 'మీరేం తప్పు చేయలేదు. అందువల్ల రాజీనామా చేయాల్సిన అవసరం కూడా లేదు'. ఇదీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డికి సహచర మంత్రుల నుంచి లభిస్తున్న సంఘీభావం. ఇదే సమయంలో సిబిఐ విచారణ తీరుపైనా వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి వద్ద కూడా ఇదే అంశాన్ని మంత్రులు ప్రస్తావించారు. కాగా, ముఖ్యమంత్రి కూడా సబితపై ఛార్జ్‌షీటు నమోదు చేసిన వైనం, వెనుక కారణాలను ఎప్పటికప్పుడు అధిష్టానానికి వివరిస్తున్నట్టు సమాచారం. జగన్ అక్రమాస్తుల కేసులో హోంమంత్రి సబితపై ఏ-4గా సిబిఐ అభియోగాలు నమోదు చేయడంతో నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసేందుకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో రాజీనామా యోచన వద్దని ముఖ్యమంత్రి సూచించడం కూడా జరిగింది. ఇదే సమయంలో మంగళవారం పిసిసి అధ్యక్షుడు బొత్స సత్యనారాయణ, సహచర మంత్రులు కన్నా లక్ష్మీనారాయణ, జానారెడ్డి, డికె అరుణ తదితరులు హోంమంత్రి నివాసానికి వెళ్లి ధైర్యం చెబుతూ సంఘీభావాన్ని ప్రకటించారు. సిబిఐ తన ఛార్జ్‌షీటులో అభియోగాలు నమోదు చేసినంత మాత్రాన రాజీనామా చేయాల్సిన అవసరం లేదని సబితకు హితవు పలికారు. ఇదే సమయంలో సిబిఐ తీరుపైనా మంత్రులు అసహనం



వ్యక్తం చేస్తున్నారు. బిజినెస్ రూల్స్ ప్రకారమే పనిచేసినా సిబిఐ తప్పు పడుతోందని, బిజినెస్ రూల్స్‌ను ప్రశ్నించే అధికారం సిబిఐకి ఎక్కడుందని ప్రశ్నిస్తున్నారు.

మరికొంతమంది మంత్రులు మంగళవారం ముఖ్యమంత్రిని కలిసారు. వారిమధ్య హోంమంత్రి అరెస్టు అంశం చర్చకు వచ్చినట్టు సమాచారం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కూడా కొద్దిగా ఆందోళనగానే కనిపించినట్టు తెలుస్తోంది. సబితపై నమోదు చేసిన ఛార్జ్‌షీటు కారణంగా అటు హోంమంత్రికి, ఇటు ప్రభుత్వానికీ ఇబ్బందికరంగా మారినట్టు ఆయన తన సహచర మంత్రుల వద్ద వ్యాఖ్యానించినట్టు తెలుస్తోంది. ఆమెపై ఉన్నవి బలమైన కేసులు కావని, అయినా ఛార్జ్‌షీటు నమోదు చేయడం ఆందోళనకరమేనని ఆయన వ్యాఖ్యానించినట్టు తెలుస్తోంది. ఇదే సమయంలో మంత్రులు కూడా సబిత రాజీనామాను ఆమోదించవద్దని ముఖ్యమంత్రికి సూచించినట్టు తెలిసింది. గతంలో తీసుకున్న నిర్ణయాలు మంత్రివర్గ సమిష్టి నిర్ణయాలుగా చెబుతున్న నేపథ్యంలో ఒక మంత్రి రాజీనామాను ఆమోదించడం తప్పుడు సంకేతాలకు దారితీస్తుందని మంత్రులు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ గులాం నబీ అజాద్ కూడా హోంమంత్రిపై ఛార్జ్‌షీటు నేపథ్యంలో ముఖ్యమంత్రితో ఫోన్‌లో చర్చించినట్టు తెలిసింది. పార్టీ అధినేత దేశంలో లేని సమయంలో సబిత రాజీనామాపై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దని, సోనియా వచ్చిన తరువాత ఆమె అభిప్రాయం తెలుసుకోవచ్చునని చెప్పినట్టు సమాచారం. ఇదే సమయంలో ముఖ్యమంత్రి కూడా రాష్ట్రంలోని పరిస్థితులపై ఎప్పటికప్పుడు కేంద్ర అధిష్టానంలోని నేతలకు సమాచారాన్ని అందిస్తున్నారు.

# నిందితులకు సమన్లు

**దాల్మియా కేసులో సిబిఐ విజప్తి**

- కోర్టులో మెమో దాఖలు
- నిందితులుగా 13మంది

**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, ఏప్రిల్ 9: వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో సిబిఐ దూకుడు పెంచింది. కేసుకు సంబంధించి వరుసగా ఐదు చార్జిషీట్లను దాఖలు చేసిన సిబిఐ, పలు ప్రైవేట్ సిమెంటు కంపెనీలకు వైఎస్ ప్రభుత్వంలో అక్రమంగా అనుమతులు ఇచ్చిన అంశాలపై మరిన్ని చార్జిషీట్లను దాఖలు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. తాజాగా సోమవారం దాఖలు చేసిన చార్జిషీట్‌లో దాల్మియా సిమెంటు కంపెనీకి సున్నపురాయి గనులను కేటాయించేందుకు అడ్డదారిన జీవోలు జారీ చేసి, ఫలితంగా జగన్‌కు చెందిన జగతి పబ్లికేషన్స్‌లో రూ.95 కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్టు సిబిఐ ఆరోపించింది. హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి సహా 13మందిని నిందితులుగా పేర్కొంది. చార్జిషీట్‌కు సంబంధించి నిందితులను కోర్టు బోనెక్కించేందుకు సిబిఐ దూకుడుగా వెళ్తోంది. సబిత సహా నిందితులందరికీ సమన్లు జారీ చేసి కోర్టుకు పిలవాలని కోరుతూ

▶ మిగతా 7వ పేజీలో



# సబిత రాజీనామాస్త్రంతో కిరణ్‌కు తంటా?

**రాజీనామాకే మొగ్గుచూపిన సబిత**

**వద్దంటూ ఒత్తిడి పెంచిన సిఎం**

**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, ఏప్రిల్ 9: రాష్ట్ర హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి రాజీనామా నిర్ణయం ముఖ్యమంత్రికి ఇరకాటంగా మారుతోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీనామాకే కట్టుబడి ఉంటానని చెబుతున్న హోం మంత్రి, సహచర మంత్రులకు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. ఆమె రాజీనామా ఆలోచన ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతుందన్న భావనతో సబిత ఆలోచనను మార్చేందుకు మంత్రులను సబిత వద్దకు రాయబారానికి పంపిస్తున్నట్టు కనిపిస్తోంది. ఇప్పటికే జగన్ అక్రమాస్తుల కేసులో గతంలోనే సిబిఐ ఛార్జ్‌షీటులో అభియోగాలు ఎదుర్కొన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు రాజీనామా చేయగా, దాన్ని ఆరు నెలలపాటు తొక్కిపెట్టిన ముఖ్యమంత్రి కొద్దికాలం క్రితం రాజీనామాను తిరస్కరిస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పుడు మళ్లీ సబితా ఇంద్రారెడ్డి తీసుకున్న రాజీనామా నిర్ణయం కిరణ్‌కుమార్‌కు ఇబ్బందికరంగానే పరిణమిస్తోంది. రాజీనామాను ఆమోదిస్తే ఒక తంటా, ఆమోదించకుంటే

▶ మిగతా 7వ పేజీలో

# మమత ఘెరావ్

- రాష్ట్ర మంత్రి అమిత్ మిత్రాపై దాడి
- ఢిల్లీలో సిపిఎం నిరసన
- ప్రణాళికా సంఘంపై దీదీ నిప్పులు
- నిరసనగా ప్రధానితో భేటీ రద్దు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని మంగళవారం సిపిఎం, దాని విద్యార్థి విభాగం (ఎస్‌ఎఫ్‌ఐ) కార్యకర్తలు ఘెరావ్ చేయడమేకాకుండా రాష్ట్ర ఆర్థిక మంత్రి అమిత్ మిత్రాపై దాడి చేసి కొట్టినంత పని చేసారు. రాష్ట్ర వార్షిక ప్రణాళికపై చర్చించడం కోసం మమతా బెనర్జీ ఇతర రాష్ట్ర మంత్రులతో కలిసి సాయంత్రం 3.45 గంటల సమయంలో ప్రణాళికా కమిషన్ సముదాయానికి వచ్చినప్పుడు బయట వేచివున్న సుమారు 150మంది సిపిఎం, ఎస్‌ఎఫ్‌ఐ కార్యకర్తలు వారిని చుట్టుముట్టారు. కారు దిగకుండా నేరుగా లోపలికి వెళ్లమని పోలీసులు సలహా ఇచ్చినప్పటికీ మమత వినకుండా కారుదిగి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తున్న నిరసనకారుల మధ్యలోంచే వెళ్లడానికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు ఆమెచుట్టూ రక్షణగా నిలిచి

▶ మిగతా 7వ పేజీలో

# థర్మల్‌పైనే దృష్టి

**విద్యుత్ సంక్షోభ నివారణకు యత్నం**

- జెన్కోనుంచి 3 కొత్త ప్రాజెక్టులు
- ప్రాజెక్టుల వేగవంతానికి ప్రణాళిక
- పచ్చజెండా ఊపిన ప్రభుత్వం



**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, ఏప్రిల్ 9: రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు జెన్కో ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న థర్మల్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే మూడేళ్లలో మొత్తం 2400 మెగావాట్ల సామర్థ్యం ఉన్న మూడు థర్మల్ ప్రాజెక్టులను జెన్కో త్వరలో చేపట్టనుంది. ఈ మూడు ప్రాజెక్టులకు 13200 కోట్లు నిధులు అవసరమని అంచనా. కృష్ణపట్నంలో సూపర్ క్రిటిల్ టెక్నాలజీ ఆధారంగా 800 మెగావాట్లు, విజయవాడ, కొత్తగూడెంలో 800 మెగావాట్ల సామర్థ్యం చొప్పున ప్రాజెక్టు పనులను చేపట్టనున్నారు. ఇందులో విజయవాడ, కొత్తగూడెం విస్తరణలో బొగ్గు లింకేజీ ఉంది. కృష్ణపట్నం ప్రాజెక్టుకు బొగ్గును దిగుమతి చేసుకుంటారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి హిందూజా, కృష్ణపట్నం నుంచి మొత్తం 3000 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు. రిలయన్స్ గ్యాస్ కోసం ప్రయత్నిస్తూనే, ఈ స్థానంలో బొగ్గు విద్యుత్ ప్రాజెక్టులు, సంప్రదాయేతర ఇంధన వనరులు పవన, సౌర విద్యుత్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటు, నిధులను సమకూర్చడం, పర్యావరణ అనుమతులు, ప్రతిష్టాకరమైన జెన్కో సంస్థకు నిధులను మంజూరు చేసి కొత్త ప్లాంట్లను నెలకొల్పే పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. రిలయన్స్ నుంచి గ్యాస్ కేటాయింపులు లేనందువల్ల విద్యుత్ సంక్షోభం తీవ్రమైందని ప్రభుత్వం గ్రహించింది. 2013-14లో దాదాపు 12వేల మిలియన్ యూనిట్ల వరకూ విద్యుత్ లోటు ఉంటుందని, ఈ విద్యుత్‌ను టెండర్ల ప్రక్రియ ద్వారా కొనుగోలు చేస్తామని ఇప్పటికే ట్రాన్స్‌కో, డిస్కాంలు ప్రకటించాయి.

గత ఏడాది నవంబర్ వరకూ నాలుగు వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి 6225 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను డిస్కాంలు కొనుగోలు చేశాయి. తర్వాత ప్రతి నెల 300 కోట్ల రూపాయల నిధులను కేటాయించి విద్యుత్‌ను కొనుగోలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి సామర్థ్యం 16000 మెగావాట్లు ఉంది. ఇందులో ఏపి జెన్కో థర్మల్ 5093 మెగావాట్లు, జెన్కో జల విద్యుత్ 3829 మెగావాట్లు, సౌర, పవన విద్యుత్ మూడు మెగావాట్లు కలిపి జెన్కో పరిధిలో 8925 మెగావాట్ల విద్యుదుత్పత్తి అవుతోంది. కేంద్ర విద్యుత్ స్టేషన్ల నుంచి 3348 మెగావాట్లు, ఇండిపెండెంట్ విద్యుత్ ప్రాజెక్టుల నుంచి 2495

▶ మిగతా 7వ పేజీలో

# కదలని భూసేకరణ బిల్లు

## నిర్ణయం లేకుండానే అఖిలపక్షం వాయిదా.. 18న మరోసారి భేటీ: జైరాం రమేష్

**ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: భూసేకరణ బిల్లు అడుగు ముందుకు పడలేదు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జైరాం రమేష్ ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే వాయిదా పడింది. జైరాం అధ్యక్షతన మంగళవారం జరిగిన రెండో అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు బిల్లులోని పలు అంశాలపై అభ్యంతరాలు లేవనెత్తారు. అనుమానాలను నివృత్తి చేయనంత కాలం బిల్లుకు మోక్షం ఉండదని ప్రతిపక్షం స్పష్టం చేసింది. దీంతో నిర్ణయం లేకుండానే సమావేశం వాయిదా పడింది. భూసేకరణ బిల్లులోని అంశాలపై ప్రతిపక్షాలు లేవనెత్తిన పలు అభ్యంతరాలకు సరైన సమాధానం ఇవ్వటంలో యుపిఏ సంకీర్ణ సర్కారు విఫలమైందని అంటున్నారు. బడ్జెట్ రెండో విడత పార్లమెంట్ సమావేశాలు ప్రారంభానికి ముందు ఈనెల 18న మరోసారి అఖిల పక్ష సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తామని జైరాం రమేష్ తెలిపారు. 22 నుంచి ప్రారంభం కానున్న రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో భూసేకరణ బిల్లును ఆమోదించే అవకాశాలు ఉన్నాయని అన్నారు.

బిల్లులోని పలు అంశాలపై ప్రతిపక్షం సభ్యులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూనే, పలు లోపాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చింది. లోపాలను సరిదిద్దకుండా బిల్లును ఆమోదించటం ఎంతమాత్రం సాధ్యం కాదని తేల్చిచెప్పింది. లోపాలు సరిద్దకుండానే బిల్లు ఆమోదించటం అంటే రైతు

▶ మిగతా 7వ పేజీలో



అఖిలపక్ష సమావేశం నుంచి బయటకు వస్తున్న లోక్‌సభ విపక్షనేత సుష్మాస్వరాజ్, కేంద్ర మంత్రి కమల్‌నాథ్








**బంద్ ప్రశాంతం**

'విద్యుత్' అంశంపై పది వామపక్షాలు, బిజెపి వేర్వేరుగా నిర్వహించిన రాష్ట్ర బంద్ ప్రశాంతంగా ముగిసింది. బంద్ కారణంగా రాజధానిలో నిర్మానుష్యమైన రోడ్లు. (అంతరచిత్రం) బిజెపి ర్యాలీ.

# నటి అంజలి మాయం

**జూబ్లీహిల్స్ పిఎస్‌లో ఫిర్యాదు**

**మిస్టరీగా మారిన కేసు**

**ఆంధ్రభూమి బ్యూరో**



హైదరాబాద్, ఏప్రిల్ 9: సినీ నటి అంజలి కనిపించడం లేదని ఆమె సోదరుడు రవిశంకర్ మంగళవారం జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె జూబ్లీహిల్స్‌లోని ఒక హోటల్‌లో బస చేశారని, సోమవారం నుంచి కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన పిన్ని భారతీదేవి, దర్శకుడు కళంజియమ్ నుంచి అంజలికి ప్రాణహాని ఉందని రవిశంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు అంజలి కనిపించకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అంజలి పిన్ని ఆమెను మాయం చేసిందని ఒకరు, కాదు ఆయన సోదరుడే ఆమె కనిపించకపోవడానికి కారణమని మరోవర్గం ఆరోపణలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అంజలి కథ జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌కు చేరడంతో, ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి తొలుత సోదరుడు, బంధువులను విచారిస్తున్నారు. అనంతరం అంజలి మిస్సింగ్ మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు రంగంలో దిగారు.

**ఫన్ సామా**




దెబ్బకు దెబ్బ.. వాళ్లు నాయకుల ఫోటోలను మనం ఫ్లెక్సీలపై వేద్దాం..!!

# ఎన్నికల విజయానికి 'త్రిసూత్రం'

**దేశంలో బిజెపికి సానుకూల పవనాలు**

- మోడీ ఆకర్షణ పార్టీకి లాభం
- రాహుల్‌కు అంత సత్తా లేదు
- కాంగ్రెస్ పాలనతో దేశ ప్రతిష్ట దెబ్బతింది
- జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరరావు



**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, ఏప్రిల్ 9: 'దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి అనుకూల పవనాలు ఉన్నాయి. 'త్రిసూత్రం'తో వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తాం' అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి మురళీధరరావు చెప్పారు. ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తర్వాత మొట్టమొదటి సారిగా ఆంధ్రభూమికి మంగళవారం ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మోడీ ఆకర్షణ బిజెపికి లాభించే అంశమేనని, ప్రధాని అభ్యర్థిగా ప్రచారం పొందుతున్న రాహుల్‌కు అంత సత్తా లేదన్నారు.

కాంగ్రెస్ పాలనతో దేశానికి చెడ్డపేరు వచ్చిందని, భారత్ అంటే విదేశీయులు చిన్నచూపు చూసే పరిస్థితి కాంగ్రెస్ తెచ్చిందేనన్నారు. పార్టీ విషయాలు, భవిష్యత్ ప్రణాళిక, దేశంలోని రాజకీయ పరిస్థితిపై తన అభిప్రాయాలు వెల్లడించారు.

బిజెపికి జాతీయ స్థాయిలో దిశానిర్దేశం చేస్తున్న కార్యనిర్వాహక బృందం విస్తృతస్థాయిలో సమావేశమైందని, భేటీలో పార్టీ దిశ- దశ, ఎన్నికల విషయంలో తయారీ, భవిష్యత్ ఉద్యమాలు, కార్యక్రమాల విషయంలో యోచన చేశామన్నారు. ఎన్నికలు ఏ సమయంలోనైనా రావచ్చని అంటూనే, యుపిఏ ఇప్పటికే స్థిరత్వాన్ని కోల్పోయిందన్నారు. భాగస్వామ్య పక్షాల నుంచి నేటి సంకీర్ణ సర్కారుకు రాజకీయ మద్దతు లేదని, ముఖ్యమైన రెండు పార్టీలు టిఎంసి, డిఎంకెలు

▶ మిగతా 7వ పేజీలో